రాజ్యాంగ స్ఫూర్తి.. గణతంత్ర దీప్తి

- ఊరూవాడా మురిసిన మువ్వన్నెల పతాక
- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం


పెందుర్తి రెవెన్యూ కార్యాలయం వద్ద జెండా వందనంలో ఎమ్మెల్యే పంచకర్ల, అధికారులు


సింహాద్రి ఎన్టీపీసీలో పతాకావిష్కరణ చేసిన ప్రాజెక్టు హెడ్ సమీర్‌శర్మ


మేజర్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 500 మీటర్ల జాతీయ జెండా ఊరేగింపు


బీజేపీ కార్యాలయంలో జెండా వందనం


పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్లో..

పెందుర్తి: భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఊరూవాడా మువ్వన్నెల పతాక రెపరెపలాడింది. రాజ్యాం స్ఫూర్తిని చాటిచెపుతూ వక్తలు ఉపన్యసించారు.

● పెందుర్తి రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకుల స్ఫూర్తితో, రాజ్యాంగానికి బద్దులుగా యువత ఎదగాలన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీవో వెంకట్రావు, ఎంపీపీ మధుపాడ నాగమణి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

● స్థానిక ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహంలో విద్యార్థినుల సాహసాలు అబ్బురపరిచాయి. వార్డెన్ సత్యవతి ఆధ్వర్యంలో విద్యార్థులు పలు రకాల విన్యాసాలతో జెండా వందనం సమర్పించారు.

● పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ జెండా వందనం చేశారు.

● సుజాతనగర్‌లోని రవీంద్రభారతి స్కూల్లో ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, జీఎం రమ్య, ప్రిన్సిపాల్ స్వరూప జెండా వందనం చేశారు.

● పెందుర్తిలోని భాష్యం, లిటిల్‌ఫ్లవర్స్, శ్రీచైతన్య, పురుషోత్తపురంలోని మహతి పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

● మండలంలోని గొరపల్లి, సరిపల్లి, గుర్రమ్మపాలెం ,చింతలగ్రహారం, రాంపురం, పెదగాడి, పినగాడి, చింతగట్ల, జెర్రిపోతులపాలెం, రాజయ్యపేట, ఎస్ఆర్‌పురం, జుత్తాడ, అక్కిరెడ్డిపాలెం, జంగాలపాలెం, చినముషిడివాడ, పురుషోత్తపురం ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర వేడుకల్ని నిర్వహించారు.

● జీవీఎంసీ 95వ వార్డులోని బీజేపీ కార్యాలయం, పలు కాలనీల్లో కార్పొరేటర్ ముమ్మన దేముడు జెండా వందనం చేశారు.

● చినముషిడివాడ రైల్ విహార్ కాలనీలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● పురుషోత్తపురంలోని కంఫర్ట్ హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీలో వేడుకలు ఘనంగా జరిగాయి.

● పెందుర్తి శాఖా గ్రంథాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రంథాలయాధికారి సూర్యకళ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

● సుజాతనగర్ కమ్యూనిటీ భవనం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని వేడుకగా జరిపారు.

● చినముషిడివాడ జెడ్పీహైస్కూల్లో మాజీ సైనికుల ఆధ్వర్యంలో వుడాకాలనీలో కార్పొరేటర్ శానాపతి వసంత శంకర్రావు జెండా ఎగురవేశారు.

● మేజర్ డిఫెన్స్ అకాడమీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ సీఐ జెండా వందనం చేశారు. అకాడమీ చైర్మన్ దిలీప్‌కుమార్, డైరెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు 500 మీటర్ల జాతీయ జెండాను ఊరేగించారు.

సింహగిరిపై..


గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఈవో త్రినాథరావు

సింహాచలం: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొండ దిగువ దేవస్థానం పరిపాలనా కార్యాలయం వద్ద మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఈవో వి.త్రినాథరావు ఆవిష్కరించారు. గాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు ఆలపించిన దేశభక్తిగీతాలు, నృత్యాలు ఆలరించాయి. రాష్ట్ర దేవదాయశాఖ జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారి పల్లంరాజు, దేవస్థానం ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఈఈ రాంబాబు, ఏఈవోలు ఎస్.ఆనంద్‌కుమార్, వీబీవీ రమణమూర్తి, పాలూరి నరసింగరావు, సూపరింటెండెంట్‌లు, వేద పాఠశాల పండితులు, సంస్కృతోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు.


పెందుర్తి ఎస్సీ బాలికల వసతి గృహంలో అబ్బుర పరిచిన బాలికల విన్యాసాలు


వుడా కాలనీలో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ శానాపతి వసంత, మాజీ సైనికులు


సబ్బవరం మండల పరిషత్ అవరణలో..


సబ్బవరం రేంజర్స్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల ర్యాలీ


సుజాతనగర్‌లో జెండా వందనం చేస్తున్న కాలనీ ప్రతినిధులు


సబ్బవరం తహసీల్దార్ కార్యాలయంలో..


సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో జెండా వందనం చేస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు


పరవాడ తహసీల్దార్ కార్యాలయంలో..


అడవివరం కోఆపరేటివ్ సొసైటీ వద్ద


పెందుర్తి గ్రంథాలయంలో జెండా వందనం చేస్తున్న గ్రంథాలయాధికారి సూర్యకళ, స్థానికులు

పరవాడ: మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎస్వీ అంబేడ్కర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్యామసుందర్ జెండా ఆవిష్కరణ చేశారు.

● మెట్టపాలెం సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి త్రినాథ్ జెండా వందనం చేశారు. సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, ఎంపీటీసీ కూండ్రపు అక్కయ్యమ్మ, మాజీ ఎంపీటీసీ కె.శ్రీరామ్మూర్తి, పైల మహాలక్ష్మి, జి.సోమునాయుడు, రమాదేవి, కె.ఎస్.నాయుడు, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

● మెట్టపాలెం జెడ్పీ పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం రాజు జెండాను ఎగురవేశారు. పరవాడ, వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెం సచివాలయాల వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● సింహాద్రి ఎన్టీపీసీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంస్థ ప్రాజెక్టు హెడ్ సమీర్‌శర్మ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

● పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఎస్.సీతాలక్ష్మి జెండా ఎగురవేశారు.

● స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆర్.మల్లికార్జునరావు జెండాను ఆవిష్కరించారు.

సబ్బవరం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.చిన్నికృష్ణ రెవెన్యూ సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.

● మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోకం సూర్యకుమారితో కలిసి ఎంపీడీవో పద్మజ జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.

● సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో సీఐ పిన్నింటి రమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

● స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీధర్, సబ్బవరం గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణల ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.

● స్థానిక రేంజర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.

సింహాచలం: 98వ వార్డు అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆవరణలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి ఆవిష్కరించారు. సొసైటీ ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేష్, డైరెక్టర్లు కొలుసు గురునాథ్, బోర ప్రసాద్ రెడ్డి, పాలూరి సూరిబాబు, ఆకుల నూకరాజు, మజ్జి ధర్మా, కార్యదర్శి మీసాల శివ పాల్గొన్నారు.

● అడవివం జిల్లా పరిషత్ హైస్కూల్, పాత అడవివరం, విజినిగిరిపాలెం, గోశాల లేఅవుట్, అడవివరం జంక్షన్‌లో ఉన్న మండల పరిషత్ హైస్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

● అడవివరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్‌లు డాక్టర్ నాయక్, డాక్టర్ రామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు.

● సింహాచలంలోని జ్యోతిబాపూలే ఏపీ బీసీ బాలుర సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రమామోహిణి పతాకావిష్కరణ చేశారు.

● 93వ వార్డు పరిధి అప్పన్నపాలెం, ప్రహ్లాదపురంలోని ఎంపీపీ స్కూళ్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.

● 98వ వార్డు సింహపురికాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.అశ్విని జాతీయ జెండాని ఆవిష్కరించారు. కాలనీలో 75 ఏళ్లు నిండిన నివాసితులను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కామేశ్వరరావు, కార్యదర్శి మురళీబాబు, రామాలయ కమిటీ అధ్యక్షుడు చిరంజీవిరావు, కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు.


పరవాడ పోలీస్ స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ మల్లికార్జునరావు


సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో..

డీఎస్ఎన్ఎల్‌యూలో...


గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందిస్తున్న డీఎస్ఎన్ఎల్‌యూ వీసీ సూర్యప్రకాశరావు

సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం(డీఎస్ఎన్ఎల్‌యూ)లో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీసీ ఆచార్య డి.సూర్యప్రకాశరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకిచ్చిన సంపూర్ణ స్వాతంత్ర్యం సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు, అన్నిరంగాల్లో ఎదిగేందుకు అనేక అవకాశాలు కల్పించిందన్నారు. అదే సమయంలో రాజ్యాంగం హక్కులతో కూడిన విధులను కూడా ఇచ్చిందని గుర్తుచేసుకుంటూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించినపుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. యూనివర్సిటీ ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వేంకట్రాద్రి పూర్వ చైర్మన్ రాజు మృతి


ఎం.ఎస్.రాజు(ఫైల్)

పెందుర్తి: స్థానిక వేంకటాద్రి వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ పూర్వ చైర్మన్, వేంకటాద్రి అభివృద్ధిలో కీలక భాగస్వామి ఎం.ఎస్.రాజు ఆదివారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన ఇంటి వద్ద కన్నుమూశారు. దేవాలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈవో నీలిమ, ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యులు, ఆలయ ప్రతినిధులు, భక్తులు గుర్తుచేసుకుని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


ప్రశంసాపత్రాలు అందుకున్న శారదా అబాకస్ సంస్థ విద్యార్థులు

పెందుర్తి: గోపాలపట్నంలోని అళ్వార్‌దాస్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్, వేద గణితం పోటీల్లో పెందుర్తి యూనిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా జూనియర్, సీనియర్ అబాకస్ పోటీలతో పాటు, వేదిక్ మ్యాథ్స్‌లో కూడా ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విశ్వం ఎడ్యుటెక్ సీఈవో జగదీష్ చేతుల మీదుగా విజేతలకు ప్రశంసా పత్రాలు అందించారు. యూనిక్ పాఠశాల ప్రిన్సిపాల్ కోనేటి ఆదినారాయణ, డీన్ విశాలాక్షి, ఇన్‌చార్జి శాంతకుమారి, అకడమిక్ కోఆర్డినేటర్ హరి తదితరులు పాల్గొన్నారు.

● పెందుర్తిలోని శారాద అబాకస్ సంస్థ విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచారు. సంస్థ నుంచి 20 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా పలు విభాగాల్లో ఐదుగురు ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలను సంస్థ చైర్మన్ సైపరాజు క్రాంతిసుధ, సిబ్బంది అభినందించారు.

మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం 'పద్మశ్రీ'


మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గొటివాడ సామ్రాట్ కుమార్

సబ్బవరం: మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం ఆయన 30 ఏళ్ల పోరాట ఫలితమని ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు గొటివాడ సామ్రాట్‌కుమార్ తెలిపారు. మండలంలోని అమృతపురంలో మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం దక్కిన సందర్భంగా ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపి, సంబరాలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు నీటిపల్లి ముత్యాలరావు, జిల్లా ఎంఎస్పీ ఉపాధ్యక్షుడు మారేడుపూడి కోటి, ఇందుగుబిల్లి దేముడుబాబు, యర్రవరపు యేసు, ముత్యాలు, రాము, శివాజీ పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్‌కి సేవా పురస్కారం


ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న శంకర్ ఫౌండేషన్ జీఎం, డీజీఎంలు

సింహాచలం: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. నగరంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ చేతుల మీదుగా శంకర్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, డీజీఎం కె.బంగార్రాజు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

ధ్యానంతో చదువులో రాణింపు


ధ్యానంలో పాల్గొన్న బాలబాలికలు

పెందుర్తి: మానవ జీవనంలో ధ్యానం ఓ భాగం కావాలని.. నిరంతర ధ్యాన ప్రకియ వలన చదువులో రాణింపు ఉంటుందని పాపయ్యరాజుపాలెంలోని పిరమిడ్ ధ్యాన కేంద్రం జీనియస్ కిడ్స్ జోన్ ప్రతినిధులు శరగడం ధార్మిక, సంతోషి అన్నారు. ఆదివారం కేంద్రంలో యూత్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సంతరించుకుంటుందన్నారు. విద్యార్థి దశ నుంచి మానసిక ఆరోగ్యానికి నిరంతర ధ్యాన ప్రక్రియ అవసరం అన్నారు. ధ్యానం ఒత్తిడిని జయించేలా చేస్తుందన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, నిరంతర జీవన ప్రక్రియలో ధ్యానం ప్రాధాన్యతను సోదాహరణంగా తెలిపారు. లలిత, భవ్య, ధ్యాన కేంద్ర నిర్వాహకులు, ధ్యాన మాస్టర్లు పాల్గొన్నారు.

నాయుడుతోటలో వ్యక్తిపై రౌడీ షీటర్ హత్యాయత్నం

పెందుర్తి: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయుడుతోటలో ఓ రౌడీషీటర్ శనివారం అర్ధరాత్రి హల్‌చల్ చేశాడు. విచక్షణారహితంగా ఓ వ్యక్తిపై బ్లేడ్‌తో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రౌడీషీటర్‌ను అరెస్ట్ చేశారు. సీఐ కేవీ సతీష్‌కుమార్ ఆదివారం తెలిపిన వివరాలు..

నాయుడుతోట రవినగర్‌లో ముచ్చు చరణ్‌కుమార్ అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ బర్రు ప్రేమ్‌స్వరూప్ అలియాస్ బాబీ శనివారం రాత్రి చరణ్‌పై అకారణంగా భౌతిక దాడికి పాల్పడ్డాడు. తన వద్ద ఉన్న బ్లేడ్‌తో చరణ్‌కుమార్ కంఠం, చేతులపై దాడి చేసి హత్యాయత్నం చేశాడు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితుడు చరణ్ పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు రౌడీషీటర్ ప్రేమ్ స్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు సీఐ వెల్లడించారు.

జెర్రిపోతుపాలెం డి-ఫారం భూమిలో టీడీపీ నేత పాగా

- కోర్టు తీర్పును ధిక్కరిస్తూ టీడీపీ నేత బరితెగింపు
- అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు


అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న పెందుర్తి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హరిప్రసూన

పెందుర్తి: మండలంలోని జెర్రిపోతులపాలెంలో డి-ఫారం భూముల్లో అక్రమ నిర్మాణాల పర్వం కొనసాగుతోంది. సర్వే నెంబర్ 79/4లోని డి-ఫారం భూమిలో టీడీపీ నేత అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు అందుకున్న రెవెన్యూ అధికారులు ఆదివారం అడ్డుకున్నారు. వివరాలివి.. గ్రామానికి చెందిన టీడీపీ నేత, మాజీ సర్పంచ్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అనుచరుడు వి.శ్రీను డి-ఫారం భూమిలో వాణిజ్య సముదాయాన్ని నిర్మించేందుకు సిద్ధమయ్యాడు. వాస్తవానికి డి ఫారం భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ టీడీపీ నేత శ్రీను ఏకంగా వాణిజ్య సముదాయ నిర్మాణాన్ని చేపట్టాడు. దీనిపై స్థానికులు కోర్టుకు వెళ్లారు. ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడానికి వీల్లేదని కోర్టు స్పష్టం చేసింది. అయినా కోర్టు తీర్పును ధిక్కరిస్తూ ఆదివారం వాణిజ్య సముదాయానికి శ్లాబ్ వేసేందుకు ప్రయత్నించారు. దీనిపై స్థానికులు మండల తహసీల్దార్ ఆనంద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హరిప్రసూన, వీఆర్వో ఉదయ్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. కోర్టు ఉత్తర్వుల్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ సేవకుడిగా అనిల్‌కుమార్


పురస్కారం అందుకుంటున్న అనిల్‌కుమార్

సబ్బవరం:రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానికఎక్సైజ్ సీఐ డి.అనిల్‌కుమార్‌కు ప్రతిభా పురస్కారం దక్కింది. అమరావతిలో ఆదివారం జరిగిన వేడుకల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

పెందుర్తి: గ్రామీణ క్రీడాకారులకు వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. మర్లమాంబ వార్షిక పండగను పురస్కరించుకుని మండలంలోని వాలిమెరక పంచాయతీ దువ్వపాలెంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి రూరల్ మండలంలో 5 ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. పోటీల సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నిర్వాహకులు సియాద్రి దేవుడుబాబు, గండ్రెడ్డి శ్రీనివాస్, గండ్రెడ్డి బాలాజీ, నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం


పురస్కారం అందుకుంటున్న సింహాచలం ఈఈ గణపతి శ్రీనివాసరాజు


ఉత్తమ లైన్‌మెన్‌గా వాడచీపురుపల్లి లైన్‌మెన్ రొంగలి నాయుడు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న దండు గణపతి శ్రీనివాసరాజుకి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. నగరంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ చేతులమీదుగా శ్రీనివాసరాజు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

–ఉత్తమ లైన్‌మెన్‌గా వాడచీపురుపల్లి లైన్‌మెన్ రొంగలి నాయుడు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి స్వర్ణపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం జరిపి, 108 స్వర్ణసంపెంగలతో అష్టోత్తరశతనామావళి పూజ నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు.అనంతరం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారిపై ఉత్సవమూర్తులను వేంజేపచేసి ఉదయం 9.30 గంటల నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.